

అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజల నుంచి వస్తున్న అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా 352 అర్జీలను అధికారులు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను సత్వరం పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతీ అర్జీని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి సి.వి.ప్రవీణ్‌ఆదిత్య, డిఆర్‌ఒ డి.తిప్పేనాయక్, బిసి కార్పొరేషన్ ఇడి ఎ.శ్రీనివాసరావు, డ్వామా పిడి ఎ.వెంకటలక్ష్మి, సెట్రాజ్ సిఇఒ, డిపిఒ కె.భారతి సౌజన్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలి

ఎస్‌బిఐ కార్యాలయాల వద్ద సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - యంత్రాంగం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యం సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించి ఎన్నికల బాండ్ల వివరాలు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు తక్షణమే ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు లోభాగంగా సోమవారం జిల్లాలోని పలు ప్రాంతా ల్లో ఎస్‌బిఐ బ్రాంచ్‌ల వద్ద ధర్నాలు జరిగాయి. **కాకినాడ** స్థానిక మెయిన్ రోడ్‌లోని ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయ కుడు దువ్వా శేషబాబ్జీ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ సంస్థలు, స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలను నిర్వీర్యం చేయ బడుతున్నాయని విమర్శించారు. ఎస్‌బిఐ జారీ చేసిన ఎన్నికల బాండ్లు విషయంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మార్చి 6లోపు వివరాలు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. జూన్ 30 వరకు 116 రోజులు గడువు కావాలని ఎస్‌బిఐ యాజమాన్యం సుప్రీంకోర్టును కోరడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. ఎస్‌బిఐ యాజమాన్యం కోర్టు ధిక్కరణకు పాల్పడుతుందన్నారు. తక్షణమే సుప్రీం కోర్టు ఆదే శాలను గౌరవిస్తూ ఎస్‌బిఐ ఎన్నికల బాండ్ల వివ రాలు ప్రకటించాలని, లేనిపక్షంలో ఆందోళన తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు కె.సత్తిరాజు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు సేవచేయడానికి బిజెపి పాలకులు అధికారికంగా తీసుకున్న ముడుపులే ఎన్నికల బాండ్లని విమర్శించారు. బాండ్లు ఎవరు కొన్నారు, అవి ఏ పార్టీకి చేరాయో ప్రకటించాలని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యుడు మలక వెంకటరమణ, పాలిక రాజేంద్రప్రసాద్, రాజశేఖర్, టి.వీరబాబు, ఎం.రవి, నాగేశ్వరరావు, పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** మండలంలోని ఎస్.అచ్చుతాపురం ఎస్‌బిఐ వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నికల బాండ్ల ద్వారా కోట్లాది రూపాయలు నిధులు వస్తే అందులో 95 శాతం నిధులు బిజెపి పార్టీకే వచ్చాయన్నారు.



కాకినాడ ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

బిజెపి పార్టీ అందుకున్న రూ.6,565 కోట్లు విలువ చేసే బాండ్లు వివరాలు బయటకు వస్తే ఏ పెట్టుబడుదారుడు లేదా కంపెనీ ఆ బాండ్లను విరాళంగా ఇచ్చిందో తెలుస్తుందని అన్నారు. ఆ కంపెనీలకు మోడీ చేసిన రుణమాఫీలు, సహాయాలు కూడా బయటికి వస్తాయని అన్నారు. ఇడి, ఐటి వంటి సంస్థలను ఉపయోగించి రాజకీయంగా, ఆర్థికంగా ఇతరులను ఇబ్బంది పెడుతుందన్నారు. దేశవ్యాప్తంగా శాంతియుతంగా చేస్తున్న నిరసనలు భవిష్యత్తులో పెద్ద ఉద్యమంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కమిటీ నాయకులు చిట్టూరి విజయ్‌కుమార్, పెద్దింశెట్టి రామకృష్ణ, మేడిశెట్టి వెంకటరమణ, తొట్టపూడి రాజా, వాసంశెట్టి చందంరావు, అంకం సుబ్రహ్మణ్యం, శ్రీను, లక్ష్మి, సత్య, నాగలక్ష్మి పాల్గొ న్నారు. **పెద్దాపురం** స్థానిక ఎస్‌బిఐ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించాయి. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ ఒత్తిడి మేరకే ఎస్‌బిఐ బాండ్ల వివరాలు వెల్లడించడానికి జాప్యం చేస్తుందన్నారు. కార్పొరేట్ శక్తుల నుంచి ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపి సేకరించిన సొమ్ము వివరాలు ఎన్నికలు ముగిసే అంతవరకు తెలియకుండా ఉండడానికే ఈ నాటకాలు ఆడుతుందన్నారు. ఇటువంటి బాండ్ల సేకరణ కొనసాగితే కార్పొరేట్ శక్తుల కనుసన్నలలో ప్రభుత్వాలు పాలన సాగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దారపురెడ్డి సత్యనారాయణ, రొంగల వీర్రాజు, కూనిరెడ్డి అప్పన్న, నెక్కల నరసింహమూర్తి, ఆర్.అరుణ్, క్రాంతికుమార్, జగదీష్, శివ, చింతల సత్యనారాయణ, చల్లా విశ్వనాథం పాల్గొ న్నారు. **సామర్లకోట** స్థానిక మెయిన్ రోడ్డులోని ఎస్‌బిఐ బ్రాంచ్ వద్ద సిపిఎం పట్టణ కమిటీ నిరసన వ్యక్తం చేసింది. అనంతరం బ్యాంకు అధికారులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నాయకులు అందించారు. ఈ కార్య క్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కరణం ప్రసాదరావు మాట్లాడుతూ ఇది బ్యాంక్, ప్రభుత్వం వ్యవహారం కాదని.. దేశ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు సంబంధించిన విషమయన్నారు. ఈ నిరసన కార్య క్రమంలో సిపిఎ శాఖ కార్యదర్శి బాలం శ్రీనివాస్, విప్పర్తి కొండలరావు, కోనా శివకుమార్, తుంపాల శ్రీను, కరణం ఏడుకొండలు,పాల్గొన్నారు.



కాకినాడ రూరల్ ఎస్‌బిఐ వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు



పెద్దాపురంలో ఎస్‌బిఐ వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు



సామర్లకోట ఎస్‌బిఐ వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు


జిజిహెచ్ వద్ద సమ్మెలో నిరసన వ్యక్తం చేస్తున్న శానిటేషన్ కార్మికులు, యూనియన్ నాయకులు

సమ్మెలోకి జిజిహెచ్ శానిటేషన్ కార్మికులు

అత్యవసర విభాగాల్లో సేవల కొనసాగింపునకు నిర్ణయం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ కార్మికులు సమ్మెలోకి వెళ్లారు. గత 35 రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని వివిధ రూపాల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ కార్మిక సంఘం నాయకులతో కంటి తుడుపుగానే చర్చలు నిర్వహించారు. కానీ కార్మికుల ప్రధాన డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన దాఖలాలు లేవు. తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో సమ్మెలోకి వెళ్తామని తప్పనిసరి పరిస్థితుల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. అయినా ఇటు అధికారుల నుంచి, ఇటు కాంట్రాక్టర్ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో సోమవారం నుంచి కార్మికులు సమ్మె బాట పట్టారు. అత్యవసర విభాగాల్లో సేవలు అందిస్తూనే సమ్మె చేయాలని యూనియన్ నాయకత్వం నిర్ణయించింది. దీంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్ జోక్యంతో కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు కార్మికులతో సోమవారం పలు దఫాలుగా చర్చలు సాగించారు. అయితే యాజమాన్యం చెల్లించాల్సిన పిఎఫ్, ఇఎస్‌ఐ వాటా విషయాన్ని పక్కన పెట్టిన కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు కొద్ది మేర జీతాన్ని పెంపుదల చేస్తామని మాత్రమే హామీ ఇచ్చారు. దీనికి కార్మికులు అంగీకరించలేదు. కార్మికుల జీతాల నుంచి కోత పెట్టిన పిఎఫ్, ఇఎస్‌ఐ సొమ్ము జమ చేయాలని, అలాగే సంబంధిత వాటా ను జమ చెల్లించాలని యాజమాన్యం చెల్లించాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. దీంతో చర్చలు విఫలం అయ్యాయి. మంగళవారం మరో సారి చర్చలు నిర్వహించాలని కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్ణయించింది. మాతా శిశు విభాగం వద్ద సమ్మె శిబిరంలో నిరసన వ్యక్తం చేశారు. శానిటేషన్ కార్మికుల సమ్మెకు పలు సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పలివెల వీరబాబు, మలక వెంకటరమణ, పాలిక రాజేంద్ర ప్రసాద్, యూనియన్ నాయకులు సిహెచ్. విజయ్‌కుమార్, జె.శేషు, ఆర్.రమేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎపిడబ్ల్యూజెఎఫ్ బృందం

ప్రజాశక్తి - కాకినాడ

అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా బృందం కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లాను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్‌రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ మాట్లాడుతూ అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అయితే నేటికీ జిల్లాలో ఎవ్వరికీ ఇళ్ల స్థలాలు కేటాయించలేదన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో జర్నలిస్టులు ఎంతో ఆశతో ఉన్నారని


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

తెలిపారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులు గునిపే శోభన బాబు, సత్య, పుర్రె త్రినాథ్, వాసంశెట్టి శ్రీనివాస్, శివరామకృష్ణ, శ్రీహరి, దొరబాబు పాల్గొన్నారు.

మొక్కుబడిగా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మున్సిపల్ కౌన్సిలర్ అత్యవసర సమావేశం కేవలం కోరంపైనే చర్చ అన్నట్లుగా మొక్కుబడిగా సాగింది. సోమవారం ఉదయం 10:40 నిమిషాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం జరిగింది. చైర్‌పర్సన్ అజెండా చదవాలని అనుమతించగా టిడిపి కౌన్సిలర్ బలుసు వాసు మాట్లాడుతూ కౌన్సిల్ కోరం సరిపోలేదని ఒకసారి లెక్కించాలని ఎజెండాకు అభ్యంతరం చెప్పారు. అయితే కౌన్సిల్‌కు ఒకటి బై మూడు వంతు 11 మంది కంటే ఎక్కువ సభ్యులు ఉన్నారని అజెండా కొనసాగించవచ్చని వైసిపి కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ సూచించారు. రెండు అంశాలు చదవగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోజెస్ మాట్లాడుతూ అజెండాలో 31 అంశం తప్పించి మొత్తం అంశాలన్నీ ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కోరం పూర్తిగా లేదని అజెండా ఆమోదిస్తే అధికారులు ఇబ్బందులు పడతారని టిడిపి కౌన్సిలర్ బలుసు వాసు అభ్యంతరం తెలిపారు. అధికారులు మాట్లాడుతూ 16 మంది సభ్యులు హాజరయ్యారని కోరం సరిపోయిందని చెప్పారు. 11 మంది సభ్యులు ఉంటే సరిపోతుందని వైసిపి కౌన్సిలర్ లక్ష్మీనారాయణ తెలిపారు. సమావేశం ప్రారంభమైన పది నిమిషాల్లోనే అజెండాను ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించి సభను ముగించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, కో-ఆప్షన్ సభ్యులు మన్యం చందరావు, పలువురు కౌన్సిలర్లు, పాల్గొన్నారు.


కోరంపై చర్చిస్తున్న సభ్యులు, (ఇన్‌సెట్‌లో చైర్‌పర్సన్)

మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో కోనపాపపేట అరవిందో ఫ్యాక్టరీ, ఒఎన్‌జిసి సంస్థల పైపులైన్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న మత్స్యకారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎపి మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసురావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతం నుంచి మత్స్యకారులను తరిమేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. జిల్లాలో కోనపాప పేట గ్రామంలో అరవిందో ఫార్మా కంపెనీ, కాకినాడ నగరానికి ఆనుకుని ఉన్న ఏటిమొగ వద్ద ఒఎన్‌జిసి సంస్థలు పైపులైన్లు వేయడం వల్ల సముద్రంలో వేటాడే సమయంలో మత్స్యకారులు అనేక ఇక్కట్లను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సముద్రంలో వేట వేసినా చేపలు పడకపోవడం వల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. తక్షణమే మత్స్యకారులకు శాశ్వత నష్టపరిహారం చెల్లించేలా గ్యారంటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీ వెదజల్లే విషరసాయన వ్యర్థాల వల్ల మత్స్య సంపద నాశనం అవుతుందని, దీనిద్వారా మత్స్యకారులు ఉపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా మత్స్యకారులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం, అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మత్స్యకారులకు అన్యాయం జరుగుతున్న పాలక, ప్రతిపక్ష నేతలు వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమణి, వైదాని శివ, మల్లాడి రామకృష్ణ, ఓలేటి మహేష్, ఎం శివకుమార్, జి.భూలక్ష్మి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసురావు

దాతల సహకారంతో ఆసుపత్రి అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని దాతల సాయంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం ఆసుపత్రిలో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్లు, వైద్య సిబ్బందిని అడిగి వైద్య సేవలకు సంబంధించిన అవసరాలు, కావలసిన పనిముట్లు, మందులు తదితర అంశాలను తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రస్తుతం అవసరమైన బ్లడ్ స్టోరేజ్ ఫ్రిజ్లు, కంప్యూటర్లు సమకూర్చటంపై, ఆసుపత్రికి అవసరమైన ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్ల కోసం ఆయన డాక్టర్లతో చర్చించారు. దాతల సహకారంతో ఆసుపత్రికి అవసరమైన సామగ్రి, పనిముట్లు సమకూర్చుతానని తెలిపారు. అనంతరం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను కలిసి మాట్లాడారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యకుమారి, డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రీనివాస్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చల్లా బ్రహ్మాజీరావు, మామిడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


కమిటీ సమావేశంలో వివిధ అంశాలపై చర్చిస్తున్న చినరాజప్ప


వాటర్ ప్లాంట్ వితరణ

ప్రజాశక్తి - రౌతులపూడి

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన వాటర్ ప్లాంట్‌ను కాంక్రీట్ లేబర్ సంఘం ప్రతినిధులు పంపనబోయిన శ్రీను, పంపనబోయిన గోవిందు ఆర్థిక సాయంతో అందచేశారు. సోమవారం ఈ వాటర్‌ను ఆసుపత్రి నిర్మాణ దాత, సినీహీరో ఆర్.నారాయణమూర్తి సోదరుడు రెడ్డి బుల్లిఅబ్బాయి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ జానకిదేవి, కోటిపల్లి నాగేశ్వరరావు, కైసర్ల సత్యనారాయణ, పంపనబోయిన బాబూరావు, వైద్యుల బృందం, సిబ్బంది పాల్గొన్నారు.


వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న బుల్లి అబ్బాయి


ఈ నెల 14న ఢిల్లీలో జరుగుతున్న రైతు, కౌలు రైతుల నిరసనకు మద్దతుగా కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కౌలు రైతుల సంఘం కార్యదర్శి వల్లు రాజబాబు తెలిపారు.



ఆదిత్యలో అవగాహన సదస్సులు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎపి రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధ్వర్యంలో ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్ మెంట్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. 6 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం సోమవారం ప్రారంభ మైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, ఎపి రాష్ట్ర స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ప్రతినిధి ఎస్.వరప్రసాద్ పాల్గొని ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్య క్రమంలో డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, విభాగా ధిపతి డాక్టర్ ఎంవి.రాజేష్, వర్క్ షాప్ కోఆర్డినేటర్ ఎం రాజబాబు, ఇతర అధ్యాపకులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అలాగే కళాశాల లాంగ్వేజ్ క్లబ్ వారిచే ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో టెక్నికల్ హబ్‌కు చెందిన ప్రోగ్రామ్ మేనేజర్ జి.కిరణ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. నేటి ఇంటర్నెట్ యుగంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ అనేవి ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఇంగ్లీష్‌లో సాధారణంగా చేసే తప్పులు గురించి వివరించడంతోపాటు, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డోలా సంజయ్ మాట్లాడుతూ ఆంగ్ల భాష ప్రాధాన్యత తక్కువేమి కాదని, విద్య, ఉద్యోగ, వ్యాపార, సంస్థల నిర్వహణ సంబంధించి ఇది ఎంతో ముఖ్యమైందన్నారు. విద్యార్థులందరూ ఇంగ్లీష్ భాషలో ప్రావీణ్యతను సాధిం చాలని సూచించారు. కళాశాల అకడెమిక్స్ డీన్ డాక్టర్ సిహెచ్.రాఘవేంద్రన్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకొనుట ద్వారా ఎన్నో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం కళాశాల లాంగ్వేజ్ క్లబ్ కోఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ అనంత స్రవంతి ఆధ్వర్యంలో జరిగింది.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

వాడివేడిగా మున్సిపల్ సమావేశం


సమావేశంలో ప్రశ్నిస్తున్న గోవింద్‌బాబు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ అలమండ సత్యవతి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు సమస్యలపై గళం ఎత్తారు. శానిటేషన్ సిబ్బంది చెత్త డంపింగ్ యార్డుకు తరలించకుండా ఎక్కడెక్కడ తగలబెడుతున్నారన్నారు. తద్వారా ప్లాస్టిక్ తదితర వ్యర్థాలు తగలబెట్టడం వల్ల వచ్చే పొగ వలన పరిసర ప్రాంత ప్రజలు అనారోగ్యాలకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15వ వార్డు కౌన్సిలర్ సుంకర హైమావతి మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఏలేరు నది ఒడ్డున మహాశివరాత్రి ఏర్పాట్లు చేయడంలో పంచాయతీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. చైర్ పర్సన్ అలమండ సత్యవతి మాట్లాడుతూ కనీస అవసరాలు పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలపై ప్రత్యేక దృష్టి పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్లు శిడగం త్రివేణి, మసిరపు బుజ్జి, కౌన్సిలర్లు దళే కిషోర్, కోరాడ సత్యవతి, కోప్షన్స్ సభ్యులు వాగు బలరాం దిల్బర్ హుస్సేన్ సిబ్బంది ఉన్నారు.

వ్యవసాయ చట్టాలను అమలు చేయాలంటూ నినదిస్తున్న కౌలు రైతులు

14న కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా

ప్రజాశక్తి - కాజులూరు

ఈ నెల 14న ఢిల్లీలో జరుగుతున్న రైతు, కౌలు రైతుల నిరసనకు మద్దతుగా కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కౌలు రైతుల సంఘం కార్యదర్శి వల్లు రాజబాబు తెలిపారు. సోమవారం మండలంలోని పల్లిపాలెం, కోలంక గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, వ్యవసాయ చట్టాలు మళ్లీ దొడ్డిదారిన తీసుకొచ్చే ప్రయత్నం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గత 20 రోజులుగా ఢిల్లీ, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో రైతులు ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ నెల 14న ఢిల్లీలో జరుగుతున్న నిరసనకు మద్దతుగా కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నాను నిర్వహిస్తున్నామని, 13వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తాళ్లరేవు ప్రజా సంఘాల భవనంలో రైతు వ్యవసాయ చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుతోపాటు, 14న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో రైతులు, కౌలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొండా దొరబాబు, గణపతి, రెడ్డి రాము, మారెళ్ళ నరసింహమూర్తి, పెద్దిరెడ్డి వెంకటేశ్వర్లు, బూరెల సత్తిబాబు, బూరెల శ్రీనివాసు, బండారు వీరబాబు, నందికొళ్ల సత్తిబాబు పాల్గొన్నారు.

గోపాల మిత్రలను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

గ్రామీణ ప్రాంతాల్లో పాడి పశువులకు సేవలందించడం ద్వారా రైతులకు అండగా నిలుస్తున్న గోపాలమిత్రలను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, గోపాలమిత్ర సంఘం జిల్లా అధ్యక్షులు సిహెచ్.రాజు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గోపాలమిత్ర సంఘం ఆధ్వర్యంలో గోపాలమిత్రలు సోమవారం కాకినాడ ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల్ మిత్రుల ఉద్యోగ భద్రత కోరుతూ 2018లో ఆందోళన చేసిన వారికి ప్రతిపక్ష నాయకుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి శిబిరానికి వచ్చి రెగ్యులర్ చేయడంతోపాటు, కనీస వేతనాన్ని ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పాలన ముగుస్తున్నా హామీని అమలు చేయలేదన్నారు. తమ శ్రమను గుర్తించి రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ నిరసన శిబిరంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, నాయకులు పి.అబ్బులు, టి.శ్రీనివాస్, బి.అప్పలరాజు పాల్గొన్నారు.

పూర్తి సెలవును అమలు చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు పండుగ రోజున పూర్తి సెలవు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. సోమవారం ఎపి మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శివకోటి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు 9 పండుగ సెలవులను ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. అయితే మున్సిపాలిటీలో పనిచేస్తున్న వర్కర్లకు పండుగ సెలవులు అమలు చేయడం లేదన్నారు. కార్మిక శాఖ అధికారులు కలగజేసుకుని కార్మికులకు పండుగ సెలవులు, క్యాజువల్ లీవులు సదుపాయాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వర్రే రాజేష్, రమణ, శ్రీను, బుజ్జి, రొంగల సురేష్, సిఐటియు నాయకులు క్రాంతి కుమార్, శ్రీనివాస్, సిహెచ్. సత్యనారాయణ పాల్గొన్నారు.

టిడిపిలోకి వైసిపి నాయకుడు రత్నాజీ

ప్రజాశక్తి - కోటనందూరు

తుని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆర్యవైశ్య జోనల్ కన్వీనర్, వైసిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నార్ల రత్నాజీ టిడిపిలో చేరారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో సోమవారం ఆయన వైసిపి వీడి టిడిపిలో చేరారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కుసుమంచి శోభారాణి, సత్యనారాయణ దంపతులు యనమలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్య క్రమంలో నాయకులు వెంకటేష్, ఎస్.లోవరాజు, రాంబాబురాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.


రత్నాజీకి కండువా కప్పుతున్న యనమల

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక పంచాయతీలోని పరదేశమ్మ పేటకు చెందిన రాయుడు మహాలక్ష్మి (67) విద్యుత్ షాక్‌తో మరణించినట్లు కోరంగి పోలీసులు తెలిపారు. ఇంట్లో వాటర్ హీటర్ వల్ల ప్రమాదం సంభవించిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరంగి ఎస్ఐ రవికుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు పంపిణీ చేశారు. సోమవారం మండలంలోని జి.మేడపాడు, వేట్లపాలెం, సామర్లకోట గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే వాలంటీర్లను సత్కరించారు. అలాగే వేట్లపాలెం శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో వైసిపి కాకినాడ పార్లమెంటు ఇన్‌ఛార్జ్ చలమలశెట్టి సునీల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మేరంపూడి రంగ, మేరంపూడి రమేష్, మండల సురిబాబు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రభుత్వ విద్యకు సిఎం జగన్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. సోమవారం మండలం మరలావ గ్రామంలో నాడు - నేడులో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ఆయన ప్రారంభించారు. వైస్ ఎంపిపి ఎం.రాజా అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు గవరసాన సూరి బాబు, వైసిపి నాయకులు కామన రామకృష్ణ, కాతా రాము, నడిగట్ల శ్రీనివాస్, లక్కాకుల కృష్ణ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - కోటనందూరు

కాకినాడ, అనకాపల్లి జిల్లాలను కలుపుతూ కోటనందూరు గ్రామ సమీపంలో తాండవ రిజర్వాయర్ నదిపై చేపడుతున్న బ్రిడ్జి పనులను మంత్రి దాడిశెట్టి రాజా సోమవారం పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. స్థానిక ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని లక్ష్యంతో రూ.10 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని అన్నారు. ఈ పర్యటనలో తుని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణజి, ఎంపిపి శ్రీనివాస్ , స్థానిక సర్పంచ్ గరిసింగు శివలక్ష్మి పాల్గొన్నారు.

చేయూత చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక ఎంపిపి కార్యాలయంలో 4వ విడత చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోట నరసింహం పాల్గొని మండలంలో 3,138 మహిళలకు రూ.5.88 కోట్ల మెగా చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు తోట రాంజీ, ఎంపిపి చలగళ్ళ దొరబాబు, వైస్ ఎంపిపి బిట్రా వెంకటలక్ష్మీ, ఎంపిడిఒ హనుమంతరావు, ఎపిఎం సన్యాసిరావు పాల్గొన్నారు.

కరప : స్థానిక జడ్‌పి హైస్కూల్‌లో సోమవారం ఆసరా, చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు వై.సుబ్బారావు, ఎంపిపి పెంకె శ్రీ లక్ష్మి, ఎంపిడిఒ కె.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న ఎంఎల్‌ఎ కురసాల

సూరిబాబు నేతృత్వంలో పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మండలంలోని సర్పవరంలో వైసిపి నాయకుడు రాయి సూరిబాబు ఆధ్వర్యంలో 200 కుటుంబాలు సోమవారం ఎంఎల్‌ఎ కన్నబాబు సమక్షంలో వైసిపిలో చేరాయి. ఈ సందర్భంగా వారికి కన్నబాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూరిబాబు ఎంఎల్‌ఎ కన్నబాబును గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. స్వయంశక్తితో ఎదిగిన వ్యక్తి రాయి సూరిబాబు ఆధ్వర్యంలో ఇంత పెద్దఎత్తున పార్టీలోచేరడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు గోపిశెట్టి పద్మజా, పెంకే శ్రీలక్ష్మి, జడ్‌పిటిసి నురుకుర్తి రామకృష్ణ, యాళ్ల సుబ్బారావు, పుల్లచంద్రరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పుల్ల చందు, తదితరులు పాల్గొన్నారు.

సముద్ర వేటకు ఎటువంటి నిషేధం లేదు

ప్రజాశక్తి - కాకినాడ

తూర్పు తీరంలో ఒఎన్‌జిసి సంస్థ ప్రస్తుతం సీస్మిక్ సర్వే ఇంకా నిర్వహించడం లేదని, కాకినాడ పరిసర ప్రాంత మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లడంపై ఎటువంటి నిషేధాలు లేవని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ కోర్టు హాలులో ఎస్‌పి సతీష్ కుమార్‌తో కలిసి ఒఎన్‌జిసి, కెఎస్‌పిఎల్, యాంకరేజ్ పోర్టు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, అఖిలపక్షం ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సందేహాలను నివృత్తి చేశారు. ప్రతిపాదిత సర్వే ప్రాంతంలో మత్స్యకారులు వేట నిర్వహించు కునేందుకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. సర్వే నిర్వహణ వల్ల మత్స్యకారుల జీవనోపాధికి కలిగే నష్టాలను అంచనా వేసేందుకు రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వాన్ని కోరుతున్నామని, ఈ కమిటీ నివేదిక ఆధారంగా పరిహారం చెల్లింపుకు విధాన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అఖిలపక్షం ప్రతినిధులకు వివరించారు. కాకినాడ పరిసర ప్రాంత మత్స్యకారులు ఒఎన్‌జిసి సిస్మిక్ సర్వేకు సంబంధించి అపోహలను, ఆందోళనలను విడనాడాలని కలెక్టర్ కోరారు.



అధికారులు, రాజకీయ పార్టీలతో చర్చిస్తున్న కలెక్టర్

విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన మంత్రి రాజా

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలో కెఎ మల్లవరం గ్రామంలో స్థానిక సర్పంచ్ వేముల రాజబాబు తన సొంత నిధుల రూ.7 లక్షలతో ఆయన తండ్రి వేముల నూకరాజు జ్ఞాపకార్థం నిర్మించిన విశ్రాంతి భవనాన్ని మంత్రి దాడిశెట్టి రాజా ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు. తన సొంత నిధులతో విశ్రాంతి భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లగుడు శ్రీనివాస్, లోవ దేవస్థానం చైర్మన్ జి.అచ్చియ్య నాయుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణజీ, సొసైటీ చైర్మన్ జి.రామచంద్ర రావు, సర్పంచ్ నల్లమిల్లి గోవిందు పాల్గొన్నారు.



భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దాడిశెట్టి

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పలు గ్రామాల్లో మండల పరిషత్ అభివృద్ధి నిధులు రూ.14 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపిపి రాయుడు సునీత శంకుస్థాపన చేశారు. సోమవారం స్థానిక ప్రజా సంఘాల భవనానికి వెళ్లే వీధిలో రూ.4 లక్షలతోనూ, జల్లా వారిపేటలో రూ .4 లక్షలతోనూ, పటవల ఎస్‌సి పేటలో రూ.6 లక్షలతోనూ నిర్మించే సిసి రోడ్లకు ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో నిర్మిస్తున్న సిసి రోడ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు అత్తిలి బాబురావు, టేకుమూడి ఈశ్వరరావు, వళ్ల రాజుబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ రాయుడు సునీత, సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినిదేవి, ఎంపిటిసి నందికోళ్ళ శ్రీదేవి దంపతులను పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి చలపతి, సుంకర రామచంద్రరావు, సుందరపల్లి సత్యనారాయణ, డి. మంగాదేవి, అదృష్టదీపుడు, ఎం. తనుకురాజు పాల్గొన్నారు.



సిసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎంపిపి

స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

యువత ఉద్యోగాల కోసం వెంపర్లాడకుండా స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరుపుల వరుపుల సుబ్బారావు అన్నారు. సోమవారం స్థానికంగా యువకులు కె.గణేష్, సముద్రాలు సంయుక్తంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. ప్రొడక్షన్ యూనిట్‌ను జనసేన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పైల సుభాష్‌చంద్రబోస్, ఊర కృష్ణ, వి వెంకటేశ్వర్లు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతితోనే సమగ్రాభివృద్ధి

ప్రజాశక్తి - యానాం

యానాం శివారు గిరియాంపేట పెరుంతలైవర్ కామరాజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక వారోత్సవాల్లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు కెవివి.సత్యనారాయణ మహిళా దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. పాఠశాల హెచ్‌ఎం డి.త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు.

చిన్నయ్యదొరకు వైసిపి ఆహ్వానం

ప్రజాశక్తి - సామర్లకోట

రాష్ట్ర మున్సిపల్ కౌన్సిలర్ చాంబర్ మాజీ అధ్యక్షులు, భారత్ మాతా సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొరకపూడి చిన్నయ్యదొరను వైసిపిలోకి రావాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు ఆహ్వానించారు. సోమవారం దొరబాబును ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిన్నయ్యదొరను పార్టీలోకి రావాలని ఆహ్వానించగా ఆయన సుముఖత వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో తన అనుచరులతో కలిసి పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. చిన్నయ్యదొర సేవలు పార్టీకి ఎంతో అవసరమని దొరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, నాయకులు మన్యం చంద్రరావు, ఉబా జాన్ మోజస్, నెక్కంటి సాయి ప్రసాద్, పాల్గొన్నారు.

మంత్రి తనయుడు ప్రచారం

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణంలో మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు దాడిశెట్టి శంకర్ మాలిక్ విస్తృతంగా ప్రసారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాలిక్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. జగన్ మళ్ళీ సిఎంను చేయాలనే ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తుని మున్సిపాలిటీ చైర్మన్ ఏలూరు సుధారాణి, ఏలూరు బాలు, పోతల లక్ష్మణ్, రేలంగి రమణ గౌడ్, బోడపాటి సతీష్ పాల్గొన్నారు.

ఏజెంట్ల విధులపై అవగాహన

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రూరల్ మండలం రమణయ్యపేటలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ దాయన రాంప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం బూత్ స్థాయిలో టిడిపి, జనసేన కార్యకర్తలకు బూత్ ఏజెంట్ల విధులపై అవగాహన కార్యక్రమంలో టిడిపి రూరల్ ఇన్‌ఛార్జ్ పిల్లి అనంతలక్ష్మి,, పిల్లి సత్యనారాయణమూర్తి, జనసేన పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ పాల్గొన్నారు.

రాజపూడిలో పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రాజపూడి గ్రామంలో పోషణ్ పక్వాడ పౌష్టికాహారం పక్షోత్సవాలు నిర్వహించారు. సోమవారం అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ పూర్ణిమ తల్లులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వసంత్ కుమార్, సూపర్‌వైజర్ అమ్మాజీ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెనుగుదురు గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ ప్రారంభించారు. మాజీ ఎంపిటిసి సభ్యులు తుమ్మలపల్లి మాచరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం గ్రామ డోర్ నెం. 1-67 రు కాపురస్తులు కాశీచయనుల సూర్యనారాయణ గారి కుమారుడు వెంకటేశ్వర్లు, వయస్సు 70 సంవత్సరములు అనువారికి ది. 27-02-2003 సంవత్సరం తేదీన శ్రీ ఆత్రేయపురం సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయములో దస్తావేజు నెం. 81/2003 గా రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు ది. 08-03-2024 సం॥ తేదీన ఆలమూరు గ్రామములో గల అడ్వకేట్ గారు వద్దకు వెళ్లి వారి యొక్క సలహా మేరకు సదరు దస్తావేజు జిరాక్స్ తీసుకొను నిమిత్తం ఆలమూరు మెయిన్‌రోడ్‌కు వెళ్ళుచుండగా సదరు ఒరిజినల్ దస్తావేజు మార్గ మధ్యములో పడిపోయినవి. అవి దొరికినచో ఈక్రింది అడ్రస్‌కు తెలియచేయగలరు.

కాశీచయనుల వెంకటేశ్వర్లు
S/o. సూర్యనారాయణ, డోర్ నెం. 1-67,
ఆత్రేయపురం గ్రామం మరియు మండలం
సెల్: 9533997999

In the Court of the 4th Addl. Junior Civil Judge, Rajamahendravaram
O.S. No. 729 of 2023

Between:
Rokkam Parvathi ...*Plaintiff*
AND
Geddam Raja Reddy ...*Defendant*

Defendant:
Geddam Raja Reddy, S/o. Malla Reddy, Hindu, aged about 62 years, Business, D.No. 36-13-2/3, Adireddy vari Veedhi, Near: Velamala Ramalayam, Innispeta, Rajamahendravaram.

Whereas the above named plaintiff filed the above suit recovery of amount from the defendant under foot of a promissory note. The above case is stands posted to **26-03-2024 for your appearance at 10.30 A.M.** before the said court. Take notice that if you fail to appear before the said court on that day, the matter will be proceeded ex-parte in your absence.

S.KUMAR
Advocate, H.No.78-10-10
Syamala Nagar,
Rajahmundry

చొల్లంగి దీక్షలపై స్పందించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగి సాల్ట్ భూములు స్థానికులకే ఇవ్వాలని 41 రోజులుగా జరుగుతున్న దీక్షలపై అధికార యంత్రాంగం స్పందించాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. సోమవారం దీక్షా శిబిరం వద్ద లబ్ధిదారులు దడాల రాజేశ్వరి, గౌరీ పార్వతి, పలువురు మహిళలు విలేకరులతో మాట్లాడారు. మండలంలోని చొల్లంగి పంచాయతీకి చెందిన పలువురు లబ్ధిదారులకు సుదూర ప్రాంతంలో ఉన్న జి.వేమవరం, పటవల, రామన్నపాలెం ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చారని, కాకినాడ రూరల్ నియోజకవర్గ ప్రజలకు చొల్లంగిలో ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అధికారులు ప్రయత్నించడం దారుణమన్నారు. పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 47/3 లోని 4.24 ఎకరాల సాల్టు భూముల్లో స్థానికులకు పట్టాలు ఇవ్వాలని దీక్షలు చేస్తున్న స్థానిక సర్పంచ్, మండల ప్రజా ప్రతినిధులు, ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్‌కుమార్ ఏమాత్రం స్పందించకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కె.త్రిమూర్తులు, పి.చినబాబు పాల్గొన్నారు.

పిల్లంకలో టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పిల్లంకలో టిడిపి నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సోమవారం స్థానిక టిడిపి నాయకులు సాగి బాబ్జిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుతగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లంక, గోవలంక, ఇంజరం, ఉప్పంగల గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లంక, గోవలంక గ్రామాల్లో పలువురు టిడిపిలో చేరారు. వీరికి దాట్ల సుబ్బరాజు, గంటి హరీష్ మాధుర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంజరం గ్రామంలో టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు.

ఎన్నికల్లో అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తతతో వ్యవహరించాలని టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు అన్నారు. సోమవారం స్థానికంగా టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన అంత మొందించేందుకు టిడిపి, జనసేన కూటమిని గెలిపించుకోవాలని అన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు నీతికి అవినీతికి మధ్య జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వత్సవాయి సూర్యనారాయణరాజు, ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, బద్ది రామారావు, పర్వత సురేష్, ముదునూరి మురళీకృష్ణరాజు, కొమ్ముల కన్నబాబు, ఇరు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

In the Court of the IVth Junior Civil Judge, Rajahmundry
O.S. No. 97 of 2019

Between:
State Bank of India, Korukonda Branch, Represented by its Branch Manager, Korukonda, East Godavari District.
...*Plaintiff* (వాది)
AND
Badireddy Srinivas Kumar, S/o. Narasimha murthy, Hindu, aged 49 years, D.No. 2-94A, Korukonda, Korukonda Mandal, East Godavari District.
...*Defendant* (ప్రతివాది)

Order 5, Rule 20 Notice

పై నంబరు దావాలో పై శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారం పై ప్రతివాది అయిన నీవు ఎన్నిసార్లు పై వాది వారు పంపిన సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు. కావున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారము నీవు **ది. 16-04-2024వ తేదీ ఉదయం 10 గం॥ 30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై ఇందు ఆక్షేపణలు ఉన్న ఎడల ఖద్దున స్వయముగా గాని, వకీలు ద్వారా గాని తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేనిచో నీకు పరోక్షముగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(By Court Order)

VAJRAPU KOTESWARA RAO
రాజమండ్రి Advocate, Rajahmundry
ది.9-3-2024 Cell: 9848188059

గ్రామపంచాయతీ కార్యాలయము, వాకలపూడి

టెండరు నోటీసు

రి.క. నెం. 03/2024 తేది. 06-03-2024

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామపంచాయతీకి సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరం (ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు)లో గ్రామపంచాయతీ నిధులతో పనిచేయుటకు ఈ దిగువ ఉదహరించిన విధముగా కాంట్రాక్టు సిబ్బంది సేవలకు మరియు గ్రామపంచాయతీకి అవసరమైన సామానులు సప్లయి చేయుటకు గాను సీల్డు టెండర్లు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, లేదా వారి యొక్క అనుమతి పొందిన వారిచే గాని ది. 20-03-2024వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12.00 గంటల వరకూ తీసుకొనబడి అదేరోజు అనగా ది. 20-03-2024వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సీల్డు టెండర్లు తెరవబడును. సీల్డు టెండర్లకు గాను చెల్లించలసిన ధరావత్తు పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, వాకలపూడి వారి పేరున చెల్లుబాటు అగు విధముగా డి.డి./ ఎమ్.ఆర్. ద్వారా గాని చెల్లించి రశీదును టెండరు షెడ్యూలునకు జతపరచి సీల్డు కవరు ద్వారా టెండరు సమర్పించవలెను. టెండరు షెడ్యూల్స్ ది. 19-03-2024వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకూ మాత్రమే ఇవ్వబడును. పై నిబంధనలు పాటించని టెండర్లు మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షెడ్యూలు రేటు, టెండరు షరతులు మరియు ఇతర విషయములు గ్రామపంచాయతీ కార్యాలయము పనిచేయు వేళల యందు వచ్చి తెలుసుకొనవలెను. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమములో బిల్లులు చెల్లించబడును. మరియు ఎటువంటి కారణములు చూపకుండానే టెండర్లు వాయిదా వేయుటకు గాని, రద్దుపరచుటకు గాని పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

వ. నెం.	ఐటమ్ వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	2024-2025 సం॥నకు శానిటేషన్ పని నిమిత్తం 59 మంది స్వీపర్లు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
2.	2024-2025 సం॥నకు శానిటేషన్ పని నిమిత్తం 8 మంది డ్రయిన్ క్లీనర్స్ సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
3.	2024-2025 సం॥నకు శానిటేషన్ పని నిమిత్తం 4గురు శానిటరీ మేస్త్రీలు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
4.	2024-2025 సం॥నకు ప్రజారోగ్య శానిటేషన్ పని నిమిత్తం ఇద్దరు (2) ట్రాక్టర్ డ్రైవర్లు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
5.	2024-2025 సం॥నకు గ్రామపంచాయతీ ఏరియాలో ఇంటి పన్నులు వసూలుకు ఇద్దరు (2) కలక్షన్ అసిస్టెంట్ సేవలు మనిషి ఒక్కింటికి	రూ.100.00
6.	2024-2025 సం॥నకు ఒక(1) కంప్యూటర్ ఆపరేటరు సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
7.	2024-2025 సం॥నకు ఒక(1) నైట్ వాచ్‌మెన్ సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
8.	2024-2025 సం॥నకు నలుగురు(4) పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ ఆపరేటర్ సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
9.	2024-2025 సం॥నకు వీధి విద్యుత్ దీపాలు రిపేర్లుకు ఇద్దరు (2) ఎలక్ట్రీషియన్ సేవలకు మనిషి ఒక్కింటికి	రూ.100.00
10.	2024-2025 సం॥నకు స్టేషనరీ సామాన్లు బుక్స్ & ఫారమ్ సప్లై చేయుటకు	రూ.500.00
11.	2024-2025 సం॥నకు రక్షిత మంచినీరు సరఫరా విడిభాగములు సప్లై చేయుటకు	రూ.500.00
12.	2024-2025 సం॥నకు బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్, దోమలమందు, ఇతర కలరా మందులు సప్లై చేయుటకు	రూ.500.00
13.	2024-2025 సం॥నకు ఎలక్ట్రికల్ విడిభాగాలు, ఎల్.ఇ.డి. లైట్లు, ఫిటింగ్, వగైరాలు సప్లై చేయుటకు	రూ.500.00
14.	2024-2025 సం॥నకు పారిశుద్ధ్య పనిముట్లు, రిక్షాలు, ట్రాక్టర్లకు అవసరమగు విడిభాగాలు సప్లై చేయుటకు	రూ.500.00

నోటు: సదరు టెండర్లు రద్దుచేయుటకు మరియు ఆమోదించుటకు గ్రామపంచాయతీకి అధికారము కలిగియుండును. అవసరమైనచో సహేతుకమైన కారణంతో సదరు టెండర్లు తిరస్కరించబడును మరియు వాయిదా వేయబడును. సదరు టెండర్లు పంచాయతీ తీర్మానమునకు లోబడి ఆమోదించబడును.

సం/- **పి.పాండురంగారావు,** పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, వాకలపూడి, కాకినాడ రూరల్ మండలం

మత్స్యకారులను మభ్యపెడుతున్న ఒఎన్‌జిసి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులను ఒఎన్‌జిసి, ప్రభుత్వ అధికారులు మభ్యపెడుతున్నారని అఖిలపక్ష నేతలు ఆరోపించారు. సోమవారం అఖిలపక్షం నాయకులు కలెక్టర్‌తోపాటు, ఒఎన్‌జిసి అధికారులకు మత్స్యకారుల సమస్యపై వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు దువ్వా శేషబాబ్జి, పప్పు దుర్గారమేష్, ఆకుల ప్రవీణ్, మల్లాడి రాజు, తాటిపాక మధు, రంబాల సతీష్, పిట్టా వరప్రసాద్, నరాల శివ, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, శేరు చిన్న, మల్లిపూడి వీరు మాట్లాడుతూ కలెక్టర్ కృతికా శుక్లా వ్యాఖ్యలకు ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వ్యాఖ్యలకు పొంతన లేదన్నారు. జనవరి 4న సర్క్యులర్ వచ్చినా ఎందుకు మత్స్యకారులకు కార్యకలాపాల వివరాలు గురించి తెలియజేయలేదంటూ ప్రశ్నించారు. ఒఎన్‌జిసి సముద్రతీర ప్రాంతంలో ఏ కార్యకలాపాలు చేపడుతుందనేది చెప్పకపోవడం దారుణమన్నారు. నష్ట పరిహారాన్ని ఇప్పిస్తానని నమ్మించి ఓట్లు వేయించుకున్న ఎంఎల్‌ఎ ద్వారంపూడి నేడు ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. ఇప్పటికైనా మత్స్యకారులను గుర్తించి, వారి ఆందోళనలను పరిగణలోకి తీసుకుని పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్షం ప్రతినిధులు

ముమ్మిడివరం నగర పంచాయతి

ఆర్‌ఓసి నెం. 692/2023/ఇ1 ది.11-03-2024

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ముమ్మిడివరం నగర పంచాయతి, ఇంజనీరింగు విభాగమునకు సబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులతో 7 అభివృద్ధి పనులకు రూ. 26.95 లక్షలు, జిజిఎంపి ప్రత్యేక నిధులతో 13 అభివృద్ధి పనులకు రూ. 43.88 లక్షలు, ప్రత్యేక నిధులతో 1 పనికి రూ. 14.50 లక్షలు వెరశి రూ. 85.33 లక్షల అంచనాలతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా షార్టు టెండర్లు పిలువబడినవి.

బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేది	:	12-03-2024 ఉదయం గం॥ 11.00ల నుండి
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ఆఖరు తేది	:	19-03-2024 సాయంత్రం గం॥ 4.00ల వరకు
బిడ్ డాక్యుమెంట్ తీసుకొనుటకు ఆఖరు తేది	:	19-03-2024 సాయంత్రం గం॥ 5.00ల వరకు

మిగిలిన వివరముల కొరకు కార్యాలయ పని వేళలలో ఇంజనీరింగు విభాగము నందు సంప్రదించగలరు.

సం/- **కమిషనరు**
ముమ్మిడివరం నగర పంచాయతి

ది కొవ్వూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, నెం. 3423

కొవ్వూరు, తూ॥గో॥జిల్లా (08813) 297680, 232280

మహాజన సభ సమావేశము నోటీసు

బ్యాంకు యొక్క మహాజన సభ ది. 27-3-2024వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3.00 గం॥లకు బ్యాంకు ఆవరణలో ఈక్రింది విషయములు చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున బ్యాంకు 'ఎ' తరగతి సభ్యులందరూ ఈ మహాజన సభకు హాజరు కావలసిందిగా కోరడమైనది.

చర్చనీయాంశములు

1. 01-4-2023వ తేదీ నుండి ది. 29-2-2024తేదీ వరకు జరిగిన బ్యాంకు జమా ఖర్చులు పరిశీలించి ఆమోదించుట గురించి.
2. 2024-2025 సం॥నకు స్టాట్యుటరీ ఆడిటర్ మరియు కాంకరెంట్ ఆడిటర్‌లను నియమించుట గురించి.
3. రిజర్వ్ బ్యాంకు వారి నిబంధనల ప్రకారము SLR నందు చేసిన పెట్టుబడులపై మేనేజ్‌మెంట్ కమిటీ చర్యలను రేటిఫికేషన్ చేయుట గురించి.
4. బ్యాంకు పాలకవర్గము వారిచే ది. 01-04-2023వ తేదీ నుండి 29-02-2024 తేదీ వరకు బ్యాంకు నందు సభ్యులుగా చేర్చుకొనబడిన చర్యను, షేరు ధనం వాపసు ఇచ్చిన చర్యను షేర్ ట్రాన్స్‌ఫర్ అనుమతించిన చర్యను మరియు సభ్యులకు అదనపు షేర్లు కేటాయించిన చర్యను ఆమోదించుట గురించి.
5. 29-02-2024వ తేదీ నాటికి సభ్యులకు మంజూరు చేసిన వివిధ అప్పులను రేటుపై చేయుట గురించి.
6. 29-02-2024 నాటికి నిలిచియున్న వాయిదా మీరిన బాకీదారుల జాబితాను పరిశీలించుట గురించి.
7. బ్యాంకు నందు శీతలీకరణకు తగు చర్యలు చేపట్టు విషయము చర్చించుట గురించి.
8. 2024-2025 సం॥ బడ్జెట్‌ను ఆమోదించుట గురించి.
9. బ్యాంక్‌కు నూతన బ్రాంచ్‌లను ఏర్పాటు చేసుకొనుట గురించి.
10. దాసి ఆనందరావు, S/o. (లేటు) దేవదానం, కొవ్వూరు వారి ఆస్తిని బ్యాంక్‌కు Setoff అయిన విషయము మరియు దానిపై RBI వారి నిబంధనలు మరియు దాసి ఆనందరావు పెట్టుకున్న దరఖాస్తును గురించి మరియు DCO గారి ఉత్తర్వును మొదలగు వాటిని పరిశీలించి తగు నిర్ణయము తీసుకొనుట గురించి.
11. ఛైర్మన్ గారిచే ప్రవేశపెట్టబడు ఇతర విషయములు.

పాలకవర్గము వారి అనుమతితో...

కొవ్వూరు
ది.05-03-2024

మద్దిపట్ల శివరామకృష్ణ, *M.Com.,*
ఛైర్మన్

ఎ.విజయ భాస్కరరావు
సెక్రటరీ

గ్రామపంచాయతి కార్యాలయము, తిమ్మాపురం

టెండరు నోటీసు

రిక.నెం. 08/2024 తేది: 11-03-2024

కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం గ్రామపంచాయతికి సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరంలో గ్రామపంచాయతి నిధులతో ఈ దిగువ ఉదహరించిన విధముగా కాంట్రాక్టు సిబ్బంది సేవలకు మరియు గ్రామపంచాయతికి అవసరమైన సామానులు సప్లయి చేయుటకు గాను సీల్డు టెండర్లు, ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని, లేదా వారి యొక్క అనుమతి పొందిన వారిచే గాని ది. 19-03-2024 మంగళవారం మధ్యాహ్నం 12-00 గంటల వరకు తీసుకొనబడి అదేరోజు అనగా ది. 19-03-2024 మధ్యాహ్నం 2-00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సీల్డు టెండర్లు తెరవబడును. సీల్డు టెండర్లకు గాను తీయించవలసిన ధరావత్తు పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి తిమ్మాపురం వారి పేరున చెల్లుబాటు అగు విధముగా డి.డి.లు/ M.R ద్వారా గాని చెల్లించి రశీదును టెండరు షెడ్యూలునకు జతపరచి సీల్డు కవరు ద్వారా టెండరు సమర్పించవలెను. టెండరు షెడ్యూల్స్ ది. 18-03-2024వ తేది సాయంత్రం 5-00 గంటల వరకు మాత్రమే ఇవ్వబడును. పై నిబంధనలు పాటించని టెండర్లు మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షెడ్యూలు రేటు, టెండరు షరతులు మరియు ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలో వచ్చి తెలుసుకొనవలెను. గ్రామపంచాయతి నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లించబడును. మరియు ఎట్టి కారణము చూపకుండానే టెండర్లను వాయిదా వేయుటకు గాని, రద్దుపరచుటకు గాని పంచాయతి కార్యదర్శికి పూర్తి అధికారము కలదు.

వ. నెం.	ఆర్థిక సంవత్సరము	వివరములు	చెల్లించవలసిన టెండరు ధరావత్తు డి.డి. రూపంలో (ఒక్కింటికి)
1	01-04-2024 నుండి 31-03-2025 వరకు	శానిటరీ మేస్త్రీ (2)	100
2	01-04-2024 నుండి 31-03-2025 వరకు	PWS ఆపరేటర్ (2)	100
3	01-04-2024 నుండి 31-03-2025 వరకు	లైబ్రరి అటెండర్లు (1)	100
4	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కంప్యూటర్ ఆపరేటర్ సేవలు (1)	100
5	01-04-2024 నుండి 31-03-2025 వరకు	బిల్లు కలెక్టర్ సేవలు (1)	100
6	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కార్యాలయపు సేవలు (2)	100
7	01-04-2024 నుండి 31-03-2025 వరకు	పారిశుద్ధ్య పని స్వీపర్లు సేవలు (30)	100
8	01-04-2024 నుండి 31-03-2025 వరకు	ఎవెన్యూ వాచర్ సేవలు (1)	100
9	01-04-2024 నుండి 31-03-2025 వరకు	శ్మశాన వాటికలో వ్యక్తి సేవలు (1)	100
10	01-04-2024 నుండి 31-03-2025 వరకు	ఎలక్ట్రీషియన్ సేవలు (1)	100
11	01-04-2024 నుండి 31-03-2025 వరకు	ట్రాక్టర్ డ్రైవర్ సేవలు (2)	100
12	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రక్షిత మంచినీరు సరఫరా విడిభాగములు సప్లయ్	500
13	01-04-2024 నుండి 31-03-2025 వరకు	పారిశుద్ధ్య పనిముట్ల సప్లయ్	500
14	01-04-2024 నుండి 31-03-2025 వరకు	పబ్లిక్ హెల్త్ కలరా మందులు (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్, దోమల మందులు వగైరా)	500
15	01-04-2024 నుండి 31-03-2025 వరకు	స్టేషనరీ, బుక్స్ అండ్ ఫారములు సప్లయ్ కొరకు	500
16	01-04-2024 నుండి 31-03-2025 వరకు	ఎలక్ట్రికల్ సామానులు, LED లైట్లు విడిభాగములు, LED లైట్లు ఫిట్టింగులు సప్లయ్	500
17	01-04-2024 నుండి 31-03-2025 వరకు	వీధి విద్యుత్ దీపములకు ఉన్న LED లైట్లకు టైమర్లు సప్లయ్ చేయుటకు, టైమర్లు అమర్చుటకు	500

సం/- **పంచాయతి కార్యదర్శి** (FAC)
గ్రామపంచాయతి, తిమ్మాపురం
కాకినాడ రూరల్ మండలం